దూరమైన దగ్గర కొండలు

ఏ. రామరత్నం

"బాగానే వుంది. ఇంకా చిన్నపిల్లల్లా మీకు వేళాకోళేనా?" తాయారమ్మ నవ్వుతూ అంది.

"ఆదివారం కాదు టే! ఏదో కాలక్షేపం. నాలుగయినట్లు వుంది. ఆకలి వేస్తుంది. కొంచం టిఫిన్ యేమైనా..." బెదురుతూన్నట్లుగా అడిగేడు రాజారావు.

"ఔను. పని లేకపోతే ఆక లెక్కువే. కానివ్వండి. తండ్రీ కొడుకు లిద్దరూ కలిసి ఆడవాగమ్మలను ఓడిస్తారు కాబోలు!"

"అత్తయ్యా ..మామా, బావా మాకు ముప్పయ్యాటలు బాకీపడ్డారు," పుల్లమ్మ గర్వంగా అంది.

"ఔనే అమ్మా. ఇంకో ఇరవై ఆటలు బాకీపడితే, అన్నయ్యచేత వదినకు సలాం చేయిస్తాను," ఎగతాళిగా అంది నిర్మల.

"పోవే మహా చాలా చేయించావ్" కొంచం విసురుగా అన్నాడు మూర్తి.

* * *

రాజారావుగారు రాజమండ్రీలో పేరు పొందిన వకీలు. శెలవు రోజుల్లో ఇంట్లోనే మిత్రులతో కాలక్షేపం చేస్తారు. ఆయనకు మూర్తి, నిర్మల తప్ప వేరే సంతానం లేదు.

మూర్తికి పదిహేడు సంవత్సరా లుంటాయి. స్కూలు ఫైనలు చదువుతున్నాడు. నొక్కు నొక్కుల జుట్టు లేకపోయినా, క్రాపింగు మాత్రం వుంది. సాధారణంగా పారిస్‌లో మారే ఫేషన్లన్నీ ముందు అమలులో పెట్టేవాడు మూర్తే. మేనకోడలు పుల్లమ్మను, రాజారావు, తాయారమ్మా కూడా నిర్మలతో సమానంగా ఏ లోటు రాకుండా చూసుకుంటున్నారు.

"నాన్నా, నాన్నా, మామయ్య దగ్గర నించి ఉత్తరం వచ్చింది." అంటూ పరుగెత్తుకుంటూ వచ్చింది నిర్మల

"ఏమిటమ్మా విశేషాలు, ఏంరాసే డేవిటి?"

"మరే, రేపు సంక్రాంతి శెలవులకు వదినతోపాటు నన్ను, అన్నయ్యను కూడ వాళ్ళ ఊరు పంపించమని రాశాడు."

"ఆహా, పెళ్ళి అవకుండానే అల్లుడు గార్కి ఆహ్వానాలొస్తున్నాయి అన్నమాట" అన్నాడు నవ్వుకుంటూ, కొడుకు మూర్తి నుద్దేశించి.

"పో, నాన్నా, అల్లుడూ లేదూ, గిల్లుడూ లేదూ, నువ్వుమరీను," అని విసుక్కున్నాడు మూర్తి.

"అదేమిట్రా అంత కసురుకుంటావు. పుల్లమ్మ పుట్టినప్పుడే అనుకున్నాం అది నీ పెళ్ళామని," తాయారమ్మ నెమ్మదిగా అంది.

"ఔనౌను కడుపులో ఉండగానే నిర్ణయించేస్తారు మీరు పెళ్ళిళ్ళు." అన్నాడు మూర్తి.

"బాగానే ఉంది, నువ్వేదో వేళాకోళానికి అంటున్నావు అనుకుంటున్నాను. పుల్లమ్మను నీకివ్వాలని మా అన్నయ్య ఎంతో ముచ్చటపడుతున్నాడురా బాబు."

తాయారమ్మ గారు నచ్చజెప్పబోయింది.

"నేను చేసుకోడానికేమీ ముచ్చటపడ్డం లేదుగా."

"బాబూ మూర్తీ, అయితే, పుల్లమ్మ నీకు బాగా లేదంటావా?" చిన్నగా ప్రశ్నించేరు రాజారావు.

"ఆ పల్లెటూరు బయితు నాకు నచ్చలేదు నాన్నగారు",

"కొంచం అమాయికంగా ఉంటుందిగాని దానికేమిరా, బంగారపుబొమ్మ.

"ఆ బొమ్మనే నాకొద్దు అంటున్నాను నాన్నా. నాకిష్టంలేదు అని ఒకసారి చెప్పేను? అంతే." అని కోపంగా అనేసి బయటకు వెళ్ళిపోయేడు మూర్తి.

* * *

"ఎందుకేడుస్తున్నావు వదినా?" కుంచం మీద పడుకొని వెక్కి వెక్కి ఏడుస్తున్న పుల్లమ్మను పలుకరించింది నిర్మల.

"ఏంలేదు; ఊరికనే."

"ఊరికనే ఎవరేనా ఏడుస్తారేమిటి? మా అన్నయ్య అలా అన్నందుకేనా? వేళాకోళానికి అన్నాడేమో."

"ఔనులేవే, నీ వంటే మీ అన్నయ్యకు వేళాకోళమే! నేనూ పల్లెటూరి బయితునట, తను పట్నం బయితు కాబోలు! తన కిష్టం లేకపోతే, చేసుకోనని చెప్పేస్తే సరిపోదూ. పైగా పేర్లుపెట్టడం ఎందుకో," దుఃఖాన్ని దిగమింగుతూ అంది పుల్లమ్మ.

"పోనీలేవే, ఏడవకు. వాడికి నీకంటె అందమైన పెళ్ళాం దొరికితే చూద్దాంగా. అయినా నువ్వు మరీను. ఆ బిగించి వేసిన జడ పెద్దఅమ్మవారంత బొట్టు, ఆ మువ్వలపట్టీలూ మరీ అసహ్యంగా వున్నాయి."

"ఎవరికి తగ్గా వాళ్ళు వాళ్ళకి దొరుకుతారు. మీ అన్నయ్య చేసుకోకపోతే నాకు పెళ్ళే అవదా?"

* * *

"ఏమమ్మా బావ రాలేదా? మీ రిద్దరే ఒచ్చేరు? నిర్మలా! అన్నయ్య రావన్నాడా?" అంటూ బండి దిగిన అమ్మాయిలని ప్రశ్నించారు వెంకటప్పయ్య.

"అన్నయ్యకు యేదో పనుందిట. వస్తే తరువాత వస్తానన్నాడు."

"ఔను నాన్నా! బావకు ఈ పల్లెల్లో యేమితోచదు పాపం; అంచేత రాలేదు," వ్యంగ్యంగా అంది పుల్లమ్మ.

"అమ్మా, ఈపూట కాఫీ నువ్వు కాచు తల్లీ మీ అమ్మకు సరిగ్గా తెలియదు. అది కలుపుతే నిర్మలకు బాగుంటుందో బాగుండదో," అన్నారు వెంకటప్పయ్య మధ్యాహ్నం కాఫీ వేళ.

"ఏవమ్మా, నిర్మలా, చదువులు బాగా సాగుతున్నాయా?"

"బాగనే చదువుకుంటున్నాం మామా."

"ఏదో తల్లీ మీ నాన్నగారి ధర్మమా అంటూ మా పుల్లమ్మకు చదువు సాగుతూంది. ఒచ్చే యేడాది పెళ్ళిచేసేస్తే, మా పుల్లమ్మ చదువు బాధ్యత అంతా అల్లుడు మూర్తికి అప్పగించేస్తాను."

నిర్మల సమాధానం చెప్పడం మానేసి పుల్లమ్మకేసి చూస్తోంది.

"ఎందుకు నిర్మలా నాకేసి అలా చూస్తావు? మీ అన్నయ్య ఈ పల్లెటూరి బయితుని చేసుకోనన్నాడని చెప్పేయక," అంది అక్కసుతో పుల్లమ్మ.

"ఏవమ్మా, ఏదేనా, గొడవ జరిగిందా?" నిర్మలను ప్రశ్నించారు వెంకటప్పయ్య.

"ఏంలేదు మామా! మొన్న మాటమీద మాటొచ్చి. మా అమ్మ ఏదోఅంటే, ఆ పల్లెటూరి బయితు నాకొద్దూ అన్నాడు, మా అన్నయ్య"

"ఓహో, అంతేగదా! ఏదో వేళా

★ దూరమైన దగ్గరకొండలు ★

కోళ్ళానికి అన్నా తేమో ? దానికంత కోపం ఎందుకు, తల్లీ?" అని బుజ్జగించారు కూతురు పుల్లమ్మని.

"ఆ అబ్బాయికంత ఇష్టం లేకపోతే, చేసుకోమని ఎవరూ బలవంత పెట్టడంలేదు. మనమ్మాయికి మొగుడు దొరక్కపోడు లెండి మీ మేనల్లుడు చేసుకోకపోతే," అంటూ సన్నాయి నొక్కులు నొక్కింది సూర్యకాంతం.

"సరే, ... మనమ్మాయికీ పెళ్ళవుతుంది. వాళ్ళబ్బాయికీ పెళ్ళవుతుంది. అందుకో సమా? ఏదో మేనరికం కదా అని," భార్య మాటలకు ప్రత్యుత్తర మిచ్చాడు, వెంకటప్పయ్య.

* * *

"నాన్నా, ఈ పరిక్షలయేక అత్తయ్య గారింటి దగ్గర చదవను," అంది పుల్లమ్మ మొండిగా.

"అదేమిటె ఒదినా, మా అన్నయ్య ఏదో అంటే నువ్వు చదువు మానేస్తా నంటావు. ఇది మరీ బాగుంది"

"ఒద్దు నిర్మలా నీకు తెలియదు," అంది పుల్లమ్మ తనకేదో తెలుసున్నట్లుగా.

* * *

"నాన్నా, నేను ఎం. ఏ. మద్రాసులో చదువుతాను" అని బి ఏ. ప్యాస్ అయిన మూర్తి తండ్రి నడిగేడు.

"సరె నీకు ఎక్కడ చదవాలనుంటే అక్కడే చదువు. మా దగ్గర ఉన్నంత కాలమే మా చెప్పుచేతుల్లో ఉంటారు. జాగ్రత్తగా నెళ్ళి చదువుకురా నాయనా" అని పంపించారు.

మూర్తికి మొదటనుంచీ నలుగురు ఆడాళ్ళతో తిరగడమన్నా, మాట్లాడ్డమన్నా మహా సరదా! కొంచం అందమైన అమ్మాయి కనిపించిందంటే అతను వెర్రెత్తినట్టు అటే చూస్తాడు. మద్రాస్‌లో చదువేమో, ఇంక చెప్పనే అక్కర్లేదు హాస్టల్లో ఉండడం ఎందుకు అని ప్రెసిడెన్సీ కాలేజీకి దగ్గరగా వేరే రూమ్ తీసుకున్నాడు.

ఆరోజు బీచ్ కిటకిట లాడుతోంది. ఒక మూల నలుగురు కాలేజీ అమ్మాయిలు చాలా టిప్‌టాప్‌గా తయారయి కూర్చున్నారు. అదే సమయంలో మూర్తి, స్నేహితుడు విఠల్‌ను వెంట బెట్టుకొని అమ్మాయిలు ఎక్కడ ఉన్నారా అంటూ, చూసి ఆఖరికి ఈ పక్కకు వచ్చేరు. ఆ అమ్మాయిలకు, ఈ అబ్బాయిలకు ఎంతో దూరం కూడా లేదు.

మూర్తి కళ్లు తిన్నగా ఉండవుగా!

"ఒరే విఠల్, ఆ నలుగురిలో నీ కెవరు బాగున్నారురా?"

"పోరా, నీ కస్తమాను అమ్మాయిల గొడవలే. ఒక్కసారి వాళ్ల ప్రస్తావన లేకుండా కూర్చోందు."

"ఛ, అది కాదురా, చూడు ఆ మధ్య మంది. ఆ రెండు జడలు, ఆ వాచి, ఆ లిప్‌స్టిక్, ఆ అమ్మాయికి ఎంత ఆకర్షణంతంగా ఉన్నాయో!"

"ఔనౌను! గొరెబొచ్చులా జుట్టు, కోతి మూతిలా అలిప్‌స్టిక్, చాలా అందంగా ఉన్నాయి." అన్నాడు విఠల్.

"సరిగ్గా చూడవోయ్, నిజంగా రంభలా ఉంటేను."

"ఉంటే మాత్రం నీకు, నాకు ఏం ప్రయోజనం."

"నీకు లేకపోతే లేకపోవచ్చు. నాకుంటుందిరా."

"నిజమే! నవమన్మధుడికి చిక్కుతుంది. పోరా వెర్రి వెంగళాయి"

"నీ మొఖం, నా సత్తా నీ కేంతెలుసు! చూడు ఒక్క వారం రోజుల్లో."

"సరే ట్రై యువర్ లక్."

"మన ప్రయత్నానికి నాందేమిటంటే ముందు ఆ అమ్మాయి ఇలు తెల్సుకోవడం. అంతే నంటావా?" అని చిరునవ్వుతో ప్రశ్నించాడు మూర్తి.

"సరే మంచిదే కూడాపదు. నేనింటికి పోతా."

* * *

కాలేజీనుంచి రోజూ చక్కర్లు కొట్టుకొని రూమ్ కొచ్చేమూర్తి ఆమర్నాటినుంచి డైరక్ట్‌గా రూమ్‌కే వచ్చేయడం మొదలు పెట్టాడు. అబీచ్‌లో కనిపించిన అమ్మాయి పేరు పూమాల. మూర్తి కాలేజీనించి రూమ్‌కి వెళ్ళేదారిలోనే ఉంది ఆఅమ్మాయి ఇల్లు. రోజూ కాలేజీనుంచి బస్ దిగి వచ్చేటప్పటికి పూమాల కూడ కాలేజీనుంచి వచ్చి కాఫీతాగి హాగ్గా డాబా మీదనిలబడేది. మన "హీరో" మూర్తి ఏ కిళ్ళీకొట్టు దగ్గరో నించుని సిగరట్టు కాలుస్తూ పోజులు ఇచ్చేవాడు!

ఈవిధంగా ఒకరినొకరు చూసుకోవడం ప్రారంభించి పదిహేను రోజులైంది. ఒక్కరోజు ఆ అమ్మాయి మూర్తికి కనుపించకపోతే చాల బాధపడేవాడు.

పాపం మూర్తికి కష్టంరానే వచ్చింది. పూమాల డాబామీద కనుపించడంలేదు. మూర్తి మనోవ్యాధికి అంతులేదు. ఆ రోజు

ఓం తత్ సత్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్‌మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిణి
భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు
అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాసె, లేహ్యము

వల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమ్మిర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, మాతక వ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్లుచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దుర్వీయ వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) మాసె, లేహ్యము 6-0-0 తపాల్ ఖర్చు వేరు వివరములకు కేట్లాగులో చూడవచ్చును.

K. T కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22, మేల్‌మాయిల్ పోస్టు (N. A. Dt.)

కా లే జీ కూ డ మా నే సి ఇం ట్లో లంఖణంలో పడుకున్నాడు.

"ఏమిరా మూర్తి ఈ మధ్య నువ్వు చాల నీరసించి పోతున్నావు," అంటూ వచ్చాడు విఠల్.

"ఏం చెప్పమురా బ్రదర్, ఆ అమ్మాయి నిజంగా నన్ను ప్రేమిస్తోందో, లేదో తెలియటంలేదు. నాకేసి చూసి అమర్థ్య నవ్వేది కూడాను. నాల్గు రోజులుబట్టి అసలు కనిపించడం లేదు! ఏదైనా ఉపాయం చెప్పరా," అని దీనంగా అలాపించేడు మూర్తి.

"అది సరే, ఆ అమ్మాయి కనిపిస్తే, నీతో మాట్లాడితే, నిన్ను ప్రేమిస్తే, నువ్వు ఏం చేస్తావు"?

"అకేమిట్రా పిచ్చి ప్రశ్న. ప్రేమిస్తాం! లాలిస్తాం! పూజిస్తాం!"

"బీచ్‌లకు తీసుకెడతావు, పాడు చేస్తావ్! పొమ్మంటావు! అంతేనా?"

"ఎందుకు పొమ్మంటానురా!"

"అయితే మూర్తీ, పెళ్ళి ప్రయత్నం చేస్తే మంచిది. వాళ్ళకీ బరువు తగ్గుతుంది, నీకూ బాధ తీరుతుంది."

"పెళ్ళికి మావాళ్లు ఒప్పుకోకపోతే...." సందేహంగా అన్నాడు మూర్తి.

"అందుకే మన మగజాతిని మూర్ఖులు, పశువులు అన్నారు. నోరు మూసుకొని ఆ గొడవ వదిలేయి. పెళ్లి చేసుకోడానికి వాళ్ల వాళ్లు ఒప్పుకోరుట, పూజించటానికీ, ప్రేమించటానికి ఒప్పుకుంటారుట," అన్నాడు కఠినంగా విఠల్.

"అదికాదురా, మా మేనమామ కూతురొకర్తె ఉందిరా నా ప్రాణానికి."

"సరే ఆ అమ్మాయినే చేసుకో, ఇంక నీకీ బుద్ధులెందుకు?"

మూర్తి కొంచం ఆలోచించి, "ఒరే విఠల్ నేను పెళ్ళి చేసుకోడానికేనా సిద్ధమేరా!"

"అలా అయితే నే చెప్పినట్లు చెయ్యి." అంటూ మూర్తి చెవులో ఏదో రహస్యంగా చెప్పేడు విఠల్.

* * *

ఆ రోజు పూమాలకంటే ఒక పావుగంట ముందే వచ్చేడు మూర్తి వాళ్లి డాబాదగ్గరకు. పూమాల కాలేజీనుంచి వస్తూ గుమ్మం ముందున్న గులాబీ పువ్వును చూసింది. ఇది ఇక్కడికెలా వచ్చింది? అనుకొని తీసింది. అందు మడిచి ఉంచిన ఉత్తరం కనిపించింది.

పూమాల హుషారుగా డాబామీదకు పోయింది ఉత్తరం చదువుతుంది. ఓహో ఇతను ఎమ్ ఏ చదువుతున్నాడా, పాపం నేను ఊరికెళ్ళినట్లు ఇతనికి తెలియదు కాబోలు! అనుకుంది. ఇంతలో మూర్తి నవ్వుతూ కనిపించేడు క్రింద సోడాకొట్టు దగర. గబగబా ఒక చిన్న ఉత్తరం వ్రాసి తన జడలోని చామంతి పువ్వుకు కట్టి క్రిందకు విసిరింది. మూర్తి ఆనందానికి అంతు లేదు గబగబా లేఖ విప్పి చూశాడు.

"ప్రియమైన మూర్తిగార్కి, మీ లేఖ చూశాను చాలా సంతోషం. మీ ప్రేమకు నేను యే విధంగా కృతజ్ఞత తెల్పాలో అర్థం కావటంలేదు. రేపు సాయంకాలం, అయిదు గంటలకు బీచికొస్తే విషయాలన్నీ



ఆంధ్ర రాష్ట్రమునకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, మెయిన్ రోడ్, విజయవాడ.

సవిస్తరంగా మాట్లాడుకోవచ్చు," అని వుంది.

ఆ మర్నాడు:

"గుడ్ ఈవినింగ్ మిస్టర్ మూర్తి." బీచ్‌లో తనకోసం నిరీక్షిస్తున్న మూర్తి ప్రక్కన కూర్చుంది పూమాల

"గుడ్ ఈవినింగ్ మిస్ మాల."

"ఇదుగో చూడండి మూర్తిగారు, నన్ను మీరు ఇంత హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నారని నేను ఇంతకాలం గమనించనే లేదు. మీరు ఇంత త్యాగపురుషులని తెలియదు. సరేగాని మిస్టర్ మూర్తి సాధారణంగా మగవార్ని నమ్మకూడ దంటారు! కాని నేను మిమ్ములను విశ్వసిస్తున్నాను. మీరు నన్ను ప్రేమిస్తున్నానని వ్రాశారు. చాలా సంతోషం నాలో దేన్ని ప్రేమిస్తున్నారు మీరు? హృదయాన్నా? గుణాన్నా; అందాన్నా?"

"హృదయాన్ని" టక్కుని సమాధానం చెప్పేడు మూర్తి.

'ఈ కొద్ది రోజుల్లోనే నా హృదయాన్ని తెల్సుకొన్న మీరు పూజనీయులు," అంది ఎగతాళిగా నవ్వుతూ.

"మీ గుణాన్ని" అన్నాడు మూర్తి కొంచం నదురుగా.

"ఓహో, నా గుణాన్ని మీరు అప్పుడే గమనించేరా?"

"అహఁ, కాదు, కాదు, మీ అందాన్ని" అన్నాడు తడబడుతూ, మూర్తి; ప్లేటు మూడవసారి మారుస్తూ.

"ఈ అందం కొంత కాలానికి నశిస్తే"

మూర్తి నిర్ఘాంత పోతున్నాడు. ఇంతవరకూ ఏ ఆడదీ తనతో అలా మాట్లాడిందిలేదు.

"మాలా, నీ ప్రశ్నలకు నేను సమాధానం చెప్పడానికి తగను నేను నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నీ కిష్టమైతే వివాహం చేసుకోడానికి కూడా యేమీ అభ్యంతరం లేదు. రేపు వేసవి శెలవుల్లో నువ్వుకూడ నాతోపాటు వస్తే మా వాళ్ళకు చూపెట్టి నచ్చచెబుతాను. ఈలోగా మీ తల్లిదండ్రులతో మాట్లాడమంటే ఇక్కడ నేనే మాటలాడతా," అని దీనంగా ముగించేడు మూర్తి.

"ఇక్కడ ఎవరితోటీ ఏమీ చెప్పక్కరలేదు ఇది మాపిన తల్లి గారి ఇల్లు నేను మీకంటే పైకి వెళ్ళాలి కాబట్టి, మీఊర్లో దిగి మాటలాడిన తరువాత ఇద్దరం మా ఊరు వెడదాం నేను ఇలా అంటున్నానని కోపమా మిష్టర్ మూర్తీ?

"అబ్బే, లేదు. సరే...అలాగే చేద్దాం."

* * * *

పూమాల, మూర్తితో బాటు రైల్లో కూర్చోడానికి ఇష్టపడక, తను ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కింది. రాజమండ్రీ వచ్చే సరికి మేకప్ చేసుకొని చాల టిప్‌టాప్‌గా తయారైంది

రాజారావుగారు కొడుకును ఆ అమ్మాయిని చూసి నిర్ఘాంతపోయారు! ఎవరు ఈ అమ్మాయి అన్నట్టు "ఓ సేవ్ తాయారు, అబ్బాయొచ్చేడే", అన్నాడు.

తాయారమ్మ గబగబా వచ్చింది. "ఎవరురా ఈ రెండుజడల బ్రరిని వెంటబెట్టుకు వచ్చేవు?" అందితల్లి. "ఈమె పేరు పూమాల నీ కోడలమ్మ", అన్నాడు గర్వంగా మూర్తి.

"ఏడిసినట్టే ఉంది, ఎవరైనో తీసుకొచ్చి కోడలంటావేమిటి"? కఠినంగా అన్నారు రాజారావుగారు.

"ఈ అమ్మాయిని నేను ప్రేమించేను. ఈమెను తప్ప నేను ఇంకెవర్నీ పెండిచేసుకోను."

"లక్షణంగా మామయ్య కూతురుండగా, ఇది ఎవర్తెరా అలిప్‌స్టిక్, అదీనీ!" అంది తాయారమ్మ ఎగతాళిగా.

"అమ్మా ఇది నా ఇష్టం. మీ వెధ్రబాగుల మేనగోడలు నాకు అఖ్ఖరలేదని ఇది వరకే చెప్పేను."

నిర్మల ఏమీ మాట్లాడకుండా పకాపకా నవ్వుతుంది. "ఎందుకే అలానవ్వుతావు? అర్థంలేకుండాను?" అంది తాయారమ్మ కోపంగా.

ఇంతలో వెంకటప్పయ్యగారు భార్యా సమేతంగా దిగేరు. "ఏమోయ్ మూర్తీ, మా పులమ్మ నీ కెక్కడ కలిసిందోయ్"? "మా పుల్లమ్మ ఏంకాదు. ఈమె పేరు పూమాల. బి. ఎ. చదువుతూంది మెడ్రాస్‌లో," అన్నాడు మూర్తి. "అన్నయ్యా పులమ్మ ఒదినే," నిర్మల నవ్వాపుకోలేకపోయింది.

మూర్తికేమీ అర్థంకావడం లేదు. అంతా అయోమయంగా ఉంది. ఒక్కసారి కళ్లు నులుపుకొని మళ్ళీ చూశాడు పూమాలకేసి. నిర్మల సబ్బునీళ్లు ఇచ్చింది, అన్నయ్యను ముఖం శుభ్రంగా తోముకొని మరీ చూడమన్నట్లు.

మూర్తి సిగ్గుపడిపోయాడు. కొండను తవ్వి ఎలకను పట్టినట్లు తిరిగి తను పుల్లమ్మనే ప్రేమించినందుకు అమాయకంగా నవ్వుకున్నాడు.

నిర్మల తనకూ ఒదినకూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల విషయం, అన్నయ్య వేషానికే లొంగిపోయి, అనేకపాట్లు పడి మోసపోయిన కథ సావధానంగా తెలియపర్చింది.

అసలు కొండలు దగ్గరవే అయినా, అవి దూరంగా వెళ్లడంతో నునుపయాయి కాబోలు! ★

రవి టాయిలెట్స్ అందమును, వర్చస్సును
రవి గ్లిసరిన్ సోప్.—అన్ని కాలముల్లో, ముఖ్యంగా వేసవికాలములో వాడదగినది. శరీరమును మృదువుగను, కాంతిగను ఉంచును
రవి వెజిటబుల్ హెరాయిల్:- శిరోజములను విస్తారంగా పెంపొందించును. దానిచక్కని సున్నితమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.
రవి స్నో:-ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును. సోల్‌ఏజెంట్లు:-
ది న్యూ స్టార్ & కంపెని, 10, వైద్యనాథ మొదలివీధి, తండియార్పేట, మద్రాసు-21

కలవరపడు స్త్రీలకు

"కుమారి" (మాత్రలు) మరువకండి మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం
వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం
Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st. Seven wells
Madras - 1.